RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 ఆదివారం 13 అక్టోబర్ 2024

Digital Edition

## రాజకుటుంబ వారసుడిగా....



మన సాక్షి గొంతుక డెస్క్ జామ్నగర్ రాజకుటుంబ సింహాసనానికి టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ అజయ్ జడేజాను తదుపరి వారసుడిగా ప్రకటించారు.టీమిండియా మాజీ క్రికెటర్ అజయ్ కుటుంబానికి తదుపరి వారసుడిగా ప్రకటించారు. ఈ మేరకు ప్రస్తుత జాం సాహెబ్(మహారాజు) శత్రుసల్యసింగ్జీ దిగ్విజయ్ సింహ్ జడేజా అధికారిక ప్రకటన విడుదల చేశారు. అజయ్ జడేజా తమ రాజకుటుంబ వారసత్వ సింహాసనాన్ని అధిష్టిస్తారని పేర్కొన్నారు."పాండవులు 14 సంవత్సరాల అజ్ఞాత జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం విజయం సాధించిన రోజు దసరా. కాబట్టి ఈరోజు అజయ్ జడేజాను రాజ కుటుంబానికి వారసుడిగా, నవానగర్కు తదుపరి జాం సాహెబ్ ప్రకటిస్తున్నాము. ఇది జామ్నగర్ ప్రజలకు గొప్ప వరం అని నమ్ముతున్నాను" అని శత్రుసల్యసింహ్ అన్నారు. ఒకప్పటి ప్రిన్స్లీ స్టేట్ నవానగర్నే ప్రస్తుతం జామ్నగర్గా పిలుస్తున్నారు. దేశంలో రాచరిక వ్యవస్థ అంతమైనప్పటికీ గుజరాత్లోని ఈ ప్రాంతంలో రాజకుటుంబ పాలన ఇంకా కొనసాగుతోంది.

## రూ.కోటి విరాళం అందజేత



మన సాక్షి గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితులు సహాయార్థం చిరంజీవి భారీ విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఏపీ సీఎం చంద్రబాబు ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు.తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితుల సహాయార్థం చిరంజీవి భారీ విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఏపీ సీఎం చంద్రబాబును హైదరాబాద్లోని ఆయన నివాసంలో కలిశారు. చిరంజీవి తరఫున రూ. 50లక్షలు, రామ్చరణ్ తరఫున మరో రూ.50లక్షల చెక్కులను చంద్రబాబుకు అందజేశారు. విపత్కర సమయంలో సహాయం అందించిన చిరంజీవికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.


## థర్మల్ పవర్ నుండి గ్రీన్ పవర్ వైపుగా అడుగులు

### 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్ ప్రారంభించిన...



మన సాక్షి గొంతుక డెస్క్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో 36.5 కోట్లతో నిర్మించిన 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్ ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటి విజయదశమి ఇది అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు విజయాలు పొందే విధంగా ప్రభుత్వం తరపున అండ గా ఉంటామని హామీ ఇస్తున్నామని, దసరా బహుమతిగా పామాయిల్ కర్మాగారం లో పవర్ ప్లాంట్ ప్రారంభించడం ఆనంద దాయకమన్నారు భట్టి విక్రమార్క. ప్రపంచం మొత్తం థర్మల్ పవర్ నుండి గ్రీన్ పవర్ వైపుగా అడుగులు వేస్తోందని, రాబోయే ఐదేళ్ళల్లో తెలంగాణా లో 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి దిశగా కసరత్తు చేస్తున్నామన్నారు. నేదురుమల్లి జనార్ధన రెడ్డి 1990 లో పామాయిల్ సాగు కోసం ఆలోచన చేశారని, మలేషియాకు ఇక్కడి బృందాలను పంపి పామాయిల్ తీసుకువచ్చే ఏర్పాట్లకు పునాది నాడే పడిందన్నారు భట్టి విక్రమార్క.దిగుమతి కి కస్టమ్స్ డ్యూటీ 28 % పెంచి మన పామాయిల్ కు మద్దతు ధర దిశగా చర్యలు తీసుకున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో 73 వేల కోట్లు కేటాయించామన్నారు. రెండు లక్షల రుణ మాఫీ 18 వేల కోట్లు 15 రోజుల్లోనే వేసి చరిత్ర సృష్టించామని, గత బీఆర్ఎస్ పాలకులు అరకొర ఋణమాఫీలు చేసి చేతులు దులుపున్నారన్నారు. అంతేకాకుండా.. ' ఇప్పుడొచ్చి తగుదునమ్మా అని మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఏ వెసులుబాటు వున్నా మిగిలిన రైతులకు కూడా మాఫీ చేస్తాం. భవిష్యత్ లో రైతులకు పంట భీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే కడుతుంది. రైతు గౌరవంగా నిలబడే ల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులకు రుణమాఫీ లో సాంకేతిక కారణాలు ఏవున్నా సరిచేసి మాఫీ చేస్తాం' అని భట్టి విక్రమార్క అన్నారు.

## అత్యాచార ఘటనపై హెూం మంత్రి సీరియస్



మన సాక్షి గొంతుక డెస్క్ శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు నల్లబొమ్మనిపల్లిలో అత్తాకోడలిపై అత్యాచార ఘటనపై హెూం మంత్రి అనిత సీరియస్ అయ్యారు. అత్యారానికి పాల్పడిన దుండగులను సత్వరమే అరెస్ట్ చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీతో ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి ఘటన స్థలాన్ని పరిశీలించి.. దర్యాప్తు చేపట్టినట్లు హెూంమంత్రికి ఎస్పీ వివరించారు. నాలుగు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని హెూం మంత్రికి ఎస్పీ రత్న తెలిపారు. బాధిత మహిళలకు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్న హెూంమంత్రిసూచించారు.గాలిస్తున్నామని హెూం మంత్రికి ఎస్పీ రత్న తెలిపారు. బాధిత మహిళలకు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్న హెూం మంత్రి సూచించారు.

## ఎన్ని కుటుంబాలు నాశనం కావాలి?'

### కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



మన సాక్షి గొంతుక డెస్క్ తమిళనాడులో శుక్రవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం జరిగింది. మైసూర్-దర్భంగా భాగమతి ఎక్స్ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టడంతో ఏకంగా 12 కోచ్లు పట్టాలు తప్పాయి. రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే 18 రైళ్లను రద్దు చేసింది. తిరువళ్లూరు జిల్లాలోని కవరైపెట్టై రైల్వే స్టేషన్ వద్ద రాత్రి 8.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది.లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దాదాపు 300 మంది ప్రయాణికుల ప్రాణాలను బలిగొన్న బాలాసోర్ దుర్ఘటనను ప్రస్తావిస్తూ.. గత సంఘటనల
నుంచినేర్చుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు."మైసూరు-దర్భంగా రైలు ప్రమాదం భయంకరమైన బాలాసోర్ప్రమాదానికి అద్దం పడుతుంది. ఒక ప్యాసింజర్ రైలు ఆగి ఉన్నగూడ్స్ రైలును ఢీకొట్టింది. అనేక ప్రమాదాల్లో వందలాది మందిప్రాణాలు కోల్పోయినప్పటికీ, గుణపాఠాలు నేర్చుకోలేదు.జవాబుదారీతనం లోపించింది. ఈ ప్రభుత్వం మేల్కొకముందేఇంకా ఎన్ని కుటుంబాలు నాశనం కావాలి?' అని రాహుల్ గాంధీవ్యాఖ్యానించారు.

## మోదీ వ్యాఖ్యలకు ఖర్గే కౌంటర్



మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ పార్టీని తరచు 'అర్బన్ నక్సల్' పార్టీగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శిస్తుండటంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయనకు ఇది అలవాటుగామారిందన్నారు.కాంగ్రెస్ పార్టీని తరచు 'అర్బన్ నక్సల్' పార్టీగాప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శిస్తుండటంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. ఆయనకు ఇది అలవాటుగా మారిందని, బీజేపీ 'టెర్రరిస్టుల' పార్టీ అని కౌంటర్ ఇచ్చారు.మోదీ ప్రతిసారి కాంగ్రెస్ పార్టీపై అర్బన్ నక్సల్ పార్టీ అంటూ ముద్ర వేస్తున్నారు. ఇది ఆయనకు అలవాటుగా మారింది. మరి ఆయన పార్టీ మాటేమిటి? బీజేపీ టెర్రరిస్టుల పార్టీ. కొట్టిచంపడాలు ఆ పార్ట చేస్తుంటుంది. కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేసే హక్కు ఆయనకు లేదు" అని ఖర్గే అన్నారు.అదేవిధంగా అక్టోబరు 9న జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత కూడా మోదీ.. కాంగ్రెస్పై అర్బన్ నక్సల్సకు ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. మహారాష్ట్రలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మోదీ వర్చువల్ మాట్లాడారు. " హర్యానా ఎన్నికల్లో బీజేపీ విజయం దేశంలోని మూడ్ని తెలియజేస్తోంది. కాంగ్రెస్, అర్బన్ నక్సల్స్ విద్వేషపూరిత కుట్రలకు తాము బలికాబోమని ప్రజలు చూపించారు" అని అన్నారు.

# మల్లన్న గుడి నిర్మాణానికి భూమి పూజ

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటికేశవపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న గుడి నిర్మాణానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి, మల్లన్న స్వామికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ యాదవ సంఘం ప్రెసిడెంట్ సోములు యాదవ్ ,యాదవ సంఘం పెద్దలు, గ్రామ పెద్దలు ,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి నల్గొండ జిల్లా**



నల్గొండ జిల్లా దామారచర్ల మండలం పెద్దతండా లో ఇస్లావత్ చీని మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి 5,000/- వేల రూపాయలు సిద్దు యువసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం తో పాటు వచ్చిన బందువులకు భోజన సదుపాయాన్ని కల్పించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి యల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# ఘనంగా దుర్గ మాత విగ్రహం నిమర్జనం



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంశరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామం చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. దుర్గామాత కు బచ్చన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలో దుర్గాదేవి విగ్రహాన్ని శోభయాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు, యువకులు దుర్గామాత నీ కొలుస్తూ నృత్యాలు చేశారు. మహిళలు మంగళ హారతులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పరదే శ్రీనివాస్ మహేందర్ , కర్ణాకర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, అంజన్ రెడ్డి, శ్రీశైలం,రంగు కిట్టు, మల్లేశం శ్రీ సాయి, నాగరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ బంధుమిత్రులు అందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం**



నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండల ముదిరాజ్ అధ్యక్షులు యలకాని వెంకటేశ్వర్లు హాలియా పట్టణ ముదిరాజ్ అధ్యక్షులు పుట్టా దుర్గరావు ఆధ్వర్యంలో విజయదశమి పర్వదినం పురస్కరించుకుని హాలియా పట్టణంలో ముదిరాజ్ జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ నాయకులు తుటిపల్లి లక్ష్మీనారాయణ, దుగ్యాల రాములు , ఆవుత సైదులు, పిట్టల శంకర్ ,కానమోని రాజు ,బైరు రాంబాబు ,మేకల సత్తి , గుండెబోయిన నరేష్ మరియు భవాని స్వాములు, తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొనడం జరిగింది

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు


**మన సాక్షి గొంతుక న్యూస్/గంగాధర:**



మండలంలోని గర్శకుర్తి గ్రామంలో దసరా పండుగ ఉత్సవాలు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోలకాని భూమయ్య ఆద్వర్యంలో ఘనంగా జరిగినవి.గ్రామంలోని గడి మైసమ్మకు పూజ చేసి,దసరా గొర్రె పిల్లను బలి ఇచ్చారు.గర్శకుర్తి గ్రామంలో ఏన్నో ఏళ్లుగా దొరల ఘడిలున్నవి.అక్కడే గడి మైసమ్మ,బురుజు కూడ కలదు.ముదిరాజ్ కులస్తులు అక్కడ ఆనవాయితీగా బలి కార్యక్రమం జరుపుతూ వస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి కల్వకోట సబితదేవి శ్రీనివాసరావు,గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు కోలకాని శ్రీనివాస్,కోలకాని సంజీవ్ కుమార్,కోలకాని పోషమల్లు, కోలకాని సుదర్శన్,కోలకాని ఆనంద్,కోలకాని లచ్చయ్య, కోలకాని గణేష్,బొజ్జ వీరేశం,బొజ్జ కనకయ్య,కెశవరాజ్ చంద్రమౌళి, తదితర ముదిరాజ్ సభ్యులు, గ్రామానికి చెందిన యువకులు ఈ కారిక్రమంలో పాల్గున్నారు.

# బంగారు బొట్టు బిల్ల బహుకరణ

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన మాచర్లోజు శారద బాలకృష్ణ దంపతులు పెంబర్తి దుర్గమాతాకి కి పదివేల రూపాయల విలువగల బంగారు బొట్టు బిల్ల బహుకరించారు.నవరాత్రుల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.గ్రామ పురోహితులు శనగల నాగరాజు శర్మ పురోహితుల వేద మంత్రాల మధ్య నవరాత్రులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా శ్రీదుర్గామాత శరన్నవ రాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం లక్కీ కూపన్ ల డ్రా తీయనున్నారు.